నవభూమి

# జేఎన్‌టీయూహెచ్‌కు వజ్రోత్సవ శోభ

## ■ లోగో, వేడుకల తేదీల ప్రకటనకు సన్నాహాలు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 19:** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ హైదరాబాద్ ఇంజనీరింగ్ విద్య, పరిశోధన రంగంలో 60 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటోంది. ఈ సందర్భంగా యూనివర్సిటీ వజ్రోత్సవ (1965, 2025) వేడుకలకు శ్రీకారం చుట్టనుంది.
వజ్రోత్సవ సంబరాల ప్రారంభంలో భాగంగా, యూనివర్సిటీ అధికారిక వజ్రోత్సవ లోగోను ఆవిష్కరించడంతో పాటు, వజ్రోత్సవ వేడుకల తేదీలు, జేఎన్టీయూహెచ్ గ్లోబల్ అల్యూమ్ని మీట్ 2025 వివరాలను ప్రకటించేందుకు ఒక పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేస్తోంది. పత్రికా, మీడియా ప్రతినిధులందరూ ఈ కార్యక్రమానికి విచ్చేసి తమ సహకారాన్ని అందించాలని యూనివర్సిటీ తరఫున డైరెక్టర్ ఆఫ్ అల్యూమ్ని అఫైర్స్, ప్రొఫెసర్ డా. భ్రమర పానితాపు ఆహ్వానించారు. ఈ నెల 23-10-2025 ఉదయం 11:30 గంటలకు గోల్డెన్ జూబ్లీ సెమినార్ హాల్, జేహెచ్‌యూబీ భవనం, జేఎన్‌టీయూహెచ్ లో జరగనున్నట్లు తెలిపారు. ఈ ముఖ్య ఘట్టాన్ని యూనివర్సిటీ, కళాశాల అధికారులు, పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు,




పూర్వ విద్యార్థులు అలంకరించనున్నారు. ఇది కళాశాల యొక్క విద్యా నైపుణ్యం, సామాజిక సేవ, పూర్వ విద్యార్థులు తమ మాతృ సంస్థకు సేవ చేయాలనే ఉత్సాహంతో తిరిగి రావడానికి సంకేతంగా, సంవత్సరం పొడవునా జరిగే వేడుకల ప్రారంభాన్ని సూచిస్తుందన్నారు. ఈ అపురూపమైన మైలురాయిని విస్తృత ప్రజానీకంతో పంచుకోవడానికి మీడియా సహకారాన్ని యూనివర్సిటీ కోరుకుంటున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.